# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం 31 మే 2025




## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**మల్లాపూర్, మే 30 (నినాదం న్యూస్):**
విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మల్లాపూర్ మండలంని కొత్త ధాంరాజ్ పల్లి గ్రామనికి చెందిన తోట లక్ష్మి ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం అయింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రమాదంలో సుమారుగా లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ఇంట్లో ఉన్న సామాన్లు వస్తువులు తినుబండారాలు దుస్తులు లతోపాటు సుమారు పదివేల నగదు కూడా పూర్తిగా దగ్ధమయ్యాయని తెలిపారు. ఇంట్లోనే దుస్తులు పూర్తిగా దగ్ధం కావడంతో కట్టుబట్టలతో బయట ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులు నిగ రవి, గజ్జి గంగారెడ్డి, బద్దం సుధాకర్, ఉత్కం హన్మంతు గ్రామస్తులు కోరుచున్నారు.

## విద్యార్థులందరికి యూనిఫామ్స్ అందజేత
### -ఎంఈఓ ఛత్రు నాయక్




**హుజూర్ నగర్ గరిడేపల్లి మే 30( నినాదం న్యూస్):**
మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సరఫరా చేసిన ఉచిత ఏకరూప దుస్తులను గరిడేపల్లి మండల కేంద్రంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు దుస్తులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి సైదులు బాల సైదిరెడ్డి చంద్రయ్య రవీందర్ రెడ్డి పాపయ్య ముత్యాలరావు లక్ష్మీనారాయణ నాగేశ్వరావు రమేషు మంగమ్మ నాగేశ్వరరావు సిఆర్పిలు రామకృష్ణ రాములు వెంకటేశ్వర్లు అశోకుడు కోటయ్య మొదలగువారు పాల్గొన్నారు. పాఠశాలలు తెరవక ముందే ఉచిత ఏకరూప దుస్తులు మరియు ఉచిత పాఠ్యపుస్తకాలు రావడం చాలా సంతోషకర విషయం అని అందరూ ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఫ్లై ఓవర్ నిర్మించాలని గ్రామస్థుల ధర్నా



**కోదాడ,మే 30 (నినాదం న్యూస్):**
కోదాడ బైపాస్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మించాలని కట్టకొమ్ములగూడెం, ఆర్లగూడెం, ఉత్తమ్ పద్మావతి కాలనీ, బేతవోలు గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టారు. ఫ్లై ఓవర్ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎంతో మంది ప్రాణాలు పోతున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకుని ఫ్లై ఓవర్ నిర్మించాలన్నారు.

## పేలిన టైరు.. ట్రావెల్స్ బస్సు దగ్ధం



**కోదాడ (మోతే),మే 30(నినాదం న్యూస్):**
సూర్యాపేట జిల్లా మోతె వద్ద పెను ప్రమాదం తప్పింది. ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు టైరు పేలడంతో మంటలు చెలరేగాయి. శుక్రవారం తెల్లవారుజామున మోతె సమీపంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు టైరు పేలిపోయింది.దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపివేశాడు. క్రమంగా మంటలు విస్తరించడంతో బస్సు దగ్ధమైంది. అయితే అందులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది...

## లచ్చి మల్ల వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
### -టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ.ఎండి అజీజ్ పాషా, సమ్మెట సుబ్బరాజు



**హుజూర్ నగర్ మే 30 ( నినాదం న్యూస్):**
హుజూర్ నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చిమల్ల నాగేశ్వరరావు చిన్న కుమారుడు రాకేష్,రక్షిత వివాహం పట్టణంలోని కౌడిన్య ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలి నాయకులు గల్లా వెంకటేశ్వర్లు 3వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంజి శివ చింత్ర్యాల నాగయ్య,మీసాల శరత్,మంద వెంకటేశ్వర్లు,,షేక్ రెహమా,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం ఆరోగ్యానికి హానికరం

- పొగాకు ఉత్పత్తులతో మానవాళికి తీరని నష్టం
- ధూమపానానికి దూరంగా ఉండండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి
- ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ కామిశెట్టి
- నేడు ప్రపంచ పొగాకు దినోత్సవం



**.జమ్మికుంట, మే 30 (నినాదం న్యూస్):**ప్రపంచ వ్యాప్తంగా పొగ త్రాగడం పొగాకు ఉత్పత్తులు నమలడం వలన ఎంతో మంది ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతున్నారని పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని జమ్మికుంట సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ చాతి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ కామిశెట్టి అన్నారు. నేడు ప్రపంచ పొగాకు దినోత్సవం సందర్భంగా ఆయన నినాదంతో మాట్లాడుతూ, మానవ మరణాల్లో నివారించ దగిన పొగాకు ఉత్పత్తుల ద్వారా వచ్చే మరణాలు ముందు వరుసలో ఉంటాయని తెలిపారు.పొగాకు ఉత్పత్తులు వాడడం వల్ల ఊపిరితిత్తులు, గుండె, కాలేయం సంబంధించిన వ్యాధులు వస్తాయని దానితోపాటు ఆయాసం,దమ్ము, దగ్గు, గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల క్యాన్సర్, స్వరపేటిక క్యాన్సర్, నోటి క్యాన్సర్ ప్యాంక్రియాస్ క్యాన్సర్, మూత్రాశయం క్యాన్సర్ మొదలగు సమస్యలు ఉత్పన్నం అవుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పొగాకు ఉత్పత్తులను వాడడం వల్ల బీపీ, ఇతరత్రా ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని తెలిపారు.రోజుకు ఎన్ని సార్లు ఎన్ని సిగరెట్లు తాగుతున్నారు అనే దానిపై ఆరోగ్య సమస్యలు వచ్చే తీవ్రత ఆధారపడి ఉంటుందని సిగరెట్ తాగే వారికి కాకుండా వారు వదిలిన పొగను పీల్చిన వారు కూడా అనారోగ్యం పాలు అవుతారని తెలిపారు.నేరుగా పొగతాగడం మాత్రమే కాకుండా పరోక్షంగా ఒక సిగరెటును షేర్ చేసుకొని పొగతాగే వారి దగ్గర ఉన్న వారు కూడా పొగాకు ఉత్పత్తుల ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలకి గురి కావడం జరుగుతుందని తెలిపారు.పొగ త్రాగడం అలవాటు ఉన్న గర్భిణీ స్త్రీలకు అబార్షన్, శిశువు పెరుగుదల ఆగిపోతుంది గర్భంలో శిశువు ఆకస్మిక మరణం పుట్టిన శిశువుకు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. పొగ త్రాగడం వల్ల మగవారికి అంగస్తంభన సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని దాని ద్వారా పిల్లలు పుట్టారని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 5 మిలియన్ పైగా ప్రజలు పొగాకు ఉత్పత్తులు వాడడం వల్ల మరణించడం జరుగుతుందని ఒక సర్వేలో నిర్ధారణ అయిందని తెలిపారు.

**.కౌన్సిలింగ్ నిర్వహిస్తే లాభాలు ఉంటాయి...**
పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడిన యువతకు పెద్దలకు కౌన్సిలింగ్ హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా పొగాకు ఉత్పత్తుల ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలు నివారించడానికి కౌన్సిలింగ్ ఇస్తే లాభాలు ఉంటాయని పొగాకు ఉత్పత్తుల ద్వారా వచ్చే దుష్ప్రభా వాలను వివరిస్తే ప్రయోజనం కలుగుతుందన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**మల్హర్ మే 30 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచెర్ల లో మన ప్రియతమ నాయకులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా మన తాడిచర్ల శ్రీ వెంకటేశ్వర దేవస్థానం లో శ్రీధర్ బాబు పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించిన పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య మరియు వైస్ చైర్మన్ మల్క ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ మలహర్ రావు, తాడిచర్ల గ్రామ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య ,పెద్దతుండ్ల గ్రామ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, మండల రాహుల్, బానోతు రాజు నాయక్, మాజీ సర్పంచ్ మరియు యూత్ మండల్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది కేకు కేక్ కట్ చేసి సంబరాలు చేయడం జరిగింది.

## రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొన్న మంత్రి శ్రీధర్ బాబు



**కరీంనగర్, మే 30(నినాదం న్యూస్):**
శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మంథని ముద్దుబిడ్డ ఐటీ, శాసనసభ వ్యవహారాలు, భారీ పరిశ్రమలు, కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాత్ర విశిష్టమైనదని యువత ఆదర్శనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు,చేసినటు వంటి శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకొని ఎంతో మందికి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలుపుతూ, వారి తండ్రి స్వర్గీయ శ్రీపాదరావు అడుగుజాడల్లో నడుస్తూ, రాజకీయాల్లో ఎన్నో సంచలనాలు సృష్టిస్తూ, రాణిస్తూ అభివృద్ధి పదాన పయనింపచేస్తూ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.రాష్ట్ర రాజకీయాలకు ఒక ఐకాన్ శ్రీధర్ బాబు ని చెప్పారు. జన్మదినోత్సవం సందర్భంగా శ్రీధర్ బాబు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించడం చాలా శుభ పరిణామం అని తెలుపుతూ, ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని ఉత్సాహంగా జీవించాలని పిలుపునిచ్చారు.విజేతలకు జూన్ రెండో తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే ప్రత్యేక వేడుకలలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటపల్లి స్వామి , ప్రధాన కార్యదర్శి, ప్రతినిధులు రమేష్, ముస్తఫా, నరేష్, బాబు శంకర్, మధుకర్, గంగరాజు, శివప్రసాద్, లక్ష్మణరావు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ధూమపానం... ఆరోగ్యానికి హానికరం

### మే 31...ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వలన దీనికి 'పొగాకు' అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయో గిస్తున్నారు. క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించే వారు. వేడుకల్లో పొగ తాగేవారు. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్ధనలు భగవంతుని చేరుకుంటాయని వారు నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభ మయ్యాక క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారత దేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారత దేశంలో ఎక్కువగా గంజాయి తోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటు లోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఔషధంగా పరిగణించే వారు. సిగరెట్ల కంపెనీలు వైద్యులతో వ్యాపార ప్రకటనలు ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనర్థాలు తలెత్తు తున్నట్లు గుర్తించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారం ప్రారంభించాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలులోకి తెచ్చాయి. బొలీవియా మరియు పెరూ పొగాకు జన్మస్థలంగా పరిగణించ బడతాయి. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకు రాబడినట్లు, అలా పొగాకు సాగు క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యుఎస్ ఎస్ఆర్ భూభాగంలో, ట్రాన్స్కా కాసియా, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, మోల్డోవా, ఉక్రెయిన్, క్రిమియా మరియు క్రాస్నోదర్ భూభాగంలో పెంచడం క్రమానుగతంగా జరిగాయి.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31న ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు. పొగాకు వినియోగం వల్ల ఎదురయ్యే అనర్థాలను వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుంచి ఈ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా 70లక్షల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.1987లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సమావేశంలో 1988, ఏప్రిల్ 7న ధూమపాన రహిత దినోత్సవంగా పిలుపు నిచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా పొగాకు వినియోగ దారులను ఏప్రిల్ 7వ తేదీన 24 గంటలపాటు పొగాకు ఉత్పత్తులను వాడకుండా ఉండమని కోరింది. దానిని అనుసరించి 1988లో జరిగిన సమావేశంలో ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకోవాలని ప్రకటించింది.ప్రపంచం లోనే అత్యధిక శాతం కిరిబాటి దీవిలో మూడులో రెండొంతుల మంది మగవాళ్లు ధూమపానానికి అలవాటు పడ్డారు. మూడొంతుల మంది ఆడవాళ్లు కూడా పొగ తాగుతున్నారు.యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46శాతం మంది ప్రజలకు పొగతాగే అలవాటుంది. గ్రీస్‌లో 50శాతం మంది మగవాళ్లు, 35శాతం మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచం లోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80శాతం మంది మగవాళ్లు పొగ తాగుతారు. కానీ 6శాతం మంది ఆడవాళ్లకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15ఏళ్లు పైబడిన మగవాళ్లలో 60శాతం మంది పొగ తాగుతున్నారు. 23శాతం మంది మహిళలకు ఆ అలవాటుంది.ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాలు...ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా... ఈ ఐదు దేశాలూ అతి తక్కువగా పొగ తాగే దేశాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఆఫ్రికాలో 14శాతం మంది మాత్రమే పొగ తాగుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఇటీవలి కాలంలో అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారత దేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గినట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి.సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును వివిధ రకాలుగా విక్రయిస్తారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం. ఇది ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరి తిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమే.ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న కేన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్ వ్యాధులు (ఎన్‌సిడిలు) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తాయి.

## ఆపరేషన్ కగార్ పేరుతో బీజేపీ దుశ్చర్యలకు పాల్పడుతుంది
### -మంచిర్యాల పోరాటాల పటిమ గల ప్రాంతం
### -ఎమ్మెల్సీ కవిత



**మంచిర్యాల ప్రతినిధి, మే 30 (నినాదం న్యూస్):**
ఆపరేషన్ కగార్ పేరుతో బీజేపీ దుశ్చర్యలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు శుక్రవారం మంచిర్యాల జిల్లాలో పర్యటించారు నస్పూర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మందమర్రికి చెందిన ఇటీవల మృతి చెందిన సీనియర్ పాత్రికేయుడు మునీర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో మునీర్ ప్రముఖ పాత్ర వహించారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల సమస్యలు వెలికితీసి పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నాడు. ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు ప్రధాన కార్యదర్శి కేశవరావుతో పాటు మృత దేహాలను వారి కుటుంబ సభ్యులకు బీజేపీ ఇవ్వకపోవడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు.ఆపరేషన్ కగార్ పై బీజేపీ అనుసరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. మంచిర్యాల పోరాటాల పటిమ గల ప్రాంతం అని పేర్కొన్నారు.

**దళితులను అవమాన పరిచిన కాంగ్రెస్..**
ఇటీవల జరిగిన సరస్వతి పుష్కరాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ వంశీకృష్ణకు ఆహ్వానించకపోవడంతో ఆయన తీవ్రంగా బాధపడ్డారని పేర్కొన్నారు. అంతేకాక యాదగిరి గుట్టలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు పైన ఆసనాలపై కూర్చుంటే ఉప ముఖ్యమంత్రి క్రింది ఆసనంలో కూర్చొబెట్టి అవమాన పరిచిందని పేర్కొన్నారు ఇద్దరు దళితులు కావడంతో కాంగ్రెస్ పార్టీ అవమానించిందని పేర్కొన్నారు.

**కనిపించని బీఆర్ఎస్ నాయకులు..**
మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటనలో జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ కవిత జిల్లా పర్యటనకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు మాత్రం కనిపించలేదు. బీఆర్ఎస్ కండువా, జెండా లేకపోవడంతో శ్రేణులు కనిపించకపోవడం గమనార్హం. ఎ

**ఫ్లెక్సీలో కనిపించని కేటీఆర్ ఫోటో..**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ అదినేత కేసీఆర్, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు, బాల్క సుమన్, చిన్నయ్య ఫోటోలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోటో లేకుండా శ్రీరాంపూర్ లో కనిపించింది. దీంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

## మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు
### -కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు లింగన్నపేట రమేశ్

**మల్హర్ మే 30 (నినాదం న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి జన్మదిన వేడుకలు మల్లారం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు లింగన్నపేట రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగన్నపేట మురళి, అవిర్నేని రూపేష్ రావు, భూక్య రాజునాయక్,నేరేడుగొమ్మ రాజేశ్వర్ రావు, రెవెల్లి లింగయ్య, లింగన్నపేట శ్రీధర్, మేకల రాజయ్య, సుర్నేని రవిందర్ రావు, ముంజం శంకర్,ముక్కెనవేన ఐలయ్య,శేఖర్, రాజసమ్మయ్య, రాజయ్య, బలరాం,బొంద్యాలు,యూత్ నాయకులు లింగన్నపేట చైతన్య, హరికిష్ణ,మంత్రి సాగర్,జాగరి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న బొంతు శ్రీదేవి యాదవ్

**నాచారం, మే 30 ( నినాదం న్యూస్ ) :**
కీసర మండలం, నాగారం మున్సిపాలిటి శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి సుబ్రహ్మణేశ్వర, శివలింగం, హనుమాన్ కాలబైరవ స్వామి వారి యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.